
# గ్రంధాలయాలు విజ్ఞాన కేంద్రాలు



**చిలుకూరు, మే 15 (విజన్ ఆంధ్ర):** గ్రంధాలయాలు విజ్ఞాన కేంద్రాలని మండల విద్యాధికారి గుజ్జుల నరసింహారెడ్డి, సర్పంచ్ కొల్లు పుల్లమ్మ నాగయ్య అన్నారు. విద్యా వారోత్సవాలు భాగంగా శుక్రవారం చిలుకూరు బాపూజీ శాఖా గ్రంధాలయంలో పుస్తక ప్రదర్శన కార్యక్రమంను నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రంధాలయాల్లో ఉన్న 'పుస్తకాలను విద్యార్థులు ఉపయోగించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమం లో గ్రంథాలయ అధికారి సరవయ్య , ఉపాధ్యాయులు కోదండ రామయ్య కైలాసపు వెంకటేశ్వర్లు, డాక్టర్ సజ్జనకుమారి గ్రామ పెద్దలు పిల్లుట్ల కృష్ణయ్య బోయిళ్ళ శివ పుస్తక పాటకులు తదితరులు తదితరులు పాల్గొన్నారు.

ESTD : 1999

# విజన్ ఆంధ్ర

తెలుగు దినపత్రిక

VISION ANDHRA TELUGU DAILY

# ఉమ్మడి నల్గొండ జిల్లా

శనివారం 16-05-2026 | పేజీలు :08


## గ్రంధాలయాన్ని సద్వినియోగం చేసుకోవాలి

**సంస్థాన్ నారాయణపురం, మే 15 విజన్ ఆంధ్ర:**



యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలోని శాఖ గ్రంథాలయంలో ప్రజాపాలన– ప్రగతి ప్రాణాలికలో భాగంగా గ్రంధాలయ దినోత్సవం సందర్భంగా పుస్తక ప్రదర్శన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ ఉప్పల విజయ లక్ష్మి లింగస్వామి ఉప సర్పంచ్ పల్లె మల్లారెడ్డి విచ్చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు గ్రంథాలయాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. గ్రంధాలయాభివృద్ధికి ప్రభుత్వ సహాయ సహకారాలు ఎల్లవేళలా ఉంటాయన్నారు. రానున్న రోజుల్లో డిజిటల్ లైబ్రరీ గా తీర్చిదిద్దడానికి తమ వంతుగా కృషి చేస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్ర మంలో వార్డు సభ్యులు సురపల్లి వెంకటేష్ నేత , పందుల యాదగిరి గౌడ్, కట్ల వనజ భాస్కరాచారి, నీల అనిత శంకర్ ముదిరాజ్, సింగపంగా ప్రశాంతి రమేష్, మహమ్మద్ అలీమా యూసఫ్ ఖాన్, గ్రంథాలయ పాలకు రాలు గంగాపురం ఉదయశ్రీ, క్రైమ్ మిర్రర్ రిపోర్టర్ ఉప్పల వెంకటేష్, రిపోర్టర్ గంగాపురం సాయి గౌడ్, సింగం కృష్ణ, బద్దుల యాదగిరి పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలును వేగవంతం చేయాలి

## కాంటాలు పూర్తయిన ధాన్యాన్ని వెంటనే మిల్లులకు తరలించాలి

### రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా చూడాలి

### జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్



**నూతనకల్, మే 15 (విజన్ ఆంధ్ర)**

ధాన్యం కొనుగోలును వేగవంతం చేసి రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని ఐకెపి, ఎఫ్ పి సి ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించి మాట్లాడారు. వర్షాకాలం సమీపిస్తున్నందున ధాన్యం కొనుగోలు కేంద్రాలలో కాంటాలు వేయబడి వున్న ధాన్యాన్ని వెంటనే మిల్లులకు తరలించాలని, మిగతా ధాన్యాన్ని త్వరితగతిన కాంటాలు వేసి ధాన్యాన్ని ఎగుమతి చేయాలని, మిల్లుల యందు దిగుమతికి ఉన్న లారీలను వెంటనే అన్లోడ్ చేయుటకు ఒక ఇన్చార్జి పర్సన్ ను ఏర్పాటు చేసి నిరంతరం మిల్లర్లతో మాట్లాడుతూ దిగుమతిని వేగం చేసే విధంగా చూచుటకు ఆదేశించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా జాగ్రత్త వహించాలని అన్నారు. వర్షాకాలం సమీపిస్తున్నందున అకాల వర్షం పడినట్లయితే ధాన్యం తడిసి రైతులు నష్టపోతారని కొనుగోలు కేంద్రాల నిర్వహకులు కాంటాలు వేగవంతంచేసి ధాన్యాన్ని ఎగుమతి చేయాలని, లారీల సప్లై కొరత ఉన్నట్లయితే వెంటనే తమకు తెలియజేసి అధికారులందరూ సమన్వయంతో పనిచేసి లారీలు ఏర్పాటు చేయుటకు తహసిల్దార్, ఎస్సై లను ఆదేశించారు. లారీలను వచ్చే విధంగా చూసి ధాన్యపు కొనుగోలును పూర్తి చేయాలని నిర్వాహకులను ఆదేశించారు. ఇంకా ఎవరైనా రైతులు ధాన్యాన్ని తూర్పార పట్టనట్లయితే తూర్పారబట్టి సిద్ధంగా ఉంచుకోవాలని కాంటాలు ఆలస్యం కాకుండా చూడాలని రైతులకు సూచించారు. మిల్లుల యందు ధాన్యపు దిగుమతి పై కోత విధించకుండా ప్రతి రైతు సోదరులు తాలుని శుభ్రం చేసేటట్లుగా కొనుగోలు కేంద్రం నిర్వాహకులు జాగ్రత్త వహించాలని లేనట్లయితే రైతులకు ఇబ్బంది కలిగే అవకాశం ఉందని పేర్కొన్నారు. త్వరగా మండలంలో గల 24 ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ఉన్న ధాన్యాన్ని మొత్తంగా పూర్తి చేయుటకు ఆదేశించారు. ఈ కార్యక్ర మంలో తహసిల్దార్ శ్రీనివాసరావు, ఎస్సై నాగరాజు, ఎంపీఓ శశికళ, జిపిఓ లు, పంచాయితీ కార్యదర్శులు, ఏఈఓ లు, కొనుగోలు కేంద్రాల నిర్వహకులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# పారిశ్రామిక ప్రమాదాల సమయంలో అత్యవసర ప్రతిస్పందన వ్యవస్థలను బలోపేతం చేయాలి

## జిల్లా కలెక్టర్ బి.చంద్రశేఖర్






**ఉమ్మడి నల్గొండ జిల్లా బ్యూరో, (విజన్ ఆంధ్ర):** వరదలు, అడవి మంటలు (చిచ్చు) పారిశ్రామిక ప్రమాదాల సమయంలో అత్యవసర ప్రతిస్పందన, వ్యవస్థలను బలోపేతం చేయడం , సంసిద్ధతను అంచనా వేయడానికి రాష్ట్ర ప్రభుత్వం ఈ నెల 18 న నిర్వహించనున్న రాష్ట్రవ్యాప్త మాక్ డ్రిల్ కు జిల్లా అధికారులు సిద్ధంగా ఉండాలని జిల్లా కలెక్టర్ బి.చంద్రశేఖర్ ఆదేశించారు. వరదలు, అడవి మంటలు పారిశ్రామిక ప్రమాదాలు సంభ వించినప్పుడు వాటిని ఎదుర్కొనేసంసిద్ధతపై ఈనెల 18నరాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించనున్న మాక్‌డ్రిల్స్ (నమూనా విన్యాసాలు) నిర్వహణ పై శుక్రవారం రాష్ట్ర విపత్తుల నిర్వహణ సెక్రటరీడి. హరి చందన కమాండ్ కం ట్రోల్ సెంటర్‌లో అధికారులతో కలిసి సమీక్షించారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ జిల్లా అధికారులతో మాక్ డ్రిల్ నిర్వహణ ఏర్పాట్ల పై సమీక్షిస్తూ నల్గొండ జిల్లాలో ప్రమాదాల మాక్ డ్రిల్‌కు ఎంపికైందని, కాగా ఈ విన్యాసాల సమయంలో సమర్ధవంతమైన సమన్వ యం, సకాలంలో స్పందన ఉండేలా అన్ని శాఖలు, జిల్లా యంత్రాంగాలు పనిచేయవలసిన అవసరం ఉంటుంది. వివిధ శాఖలు అత్యవసర సేవల సంస్థలు విపత్తులను ఎంతవరకు ఎదుర్కోగలవో పరీక్షించడానికి ఈ మాక్ డ్రిల్స్ నిర్వహించబడతాయి. ఫైర్ సర్వీసెస్ డి.జి. విక్రమ్ సింగ్ మాన్ , యన్ డి యమ్ఏ?లీడ్ కన్సల్టెంట్ మేజర్ జనరల్ సుధీర్ బెహ్ల (రిటైర్డ్), జిల్లా నుండి అడిషనల్ ఎస్పీ రమేష్, జిల్లా పరిశ్రమల మేనేజర్ సతీష్, జిల్లా అగ్నిమాపక శాఖ అధికారి సందేశ్, హాజరయ్యారు.

## వర్షపు నీటిని వృధా చేయకుండా ఇంకుడు గుంతలు ఏర్పాటు చేసుకోవాలి

**మునుగోడు, మే 15(విజన్ ఆంధ్ర):**



మునుగోడు మండల పరిధిలోని రావిగూడెం గ్రామంలో శుక్రవారం రోజున జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ డి ఆర్ డి ఏ ఆధ్వర్యంలో జలశక్తి కార్యక్రమం నిర్వహించారు, ఈ సందర్భంగా మాట్లాడుతూ. వర్షపు నీటిని వృధా చేయకుండా ఒడిసిపట్టాలని ఇంకుడు గుంతలు తీయించుకోవాలని అన్నారు, ఉపాధి హామీ పథకం కింద కేంద్ర ప్రభుత్వం ఇంకుడు గుంతలు ఏర్పాటు చేసుకున్న కుటుంబాలకు 6000 రూపాయలు అందిస్తుందని తెలిపారు, ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో. జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ అధికారులు, గ్రామ సర్పంచ్ వరికుప్పల భువనేశ్వరి విజయ్ కుమార్, టెక్నికల్ అసిస్టెంట్ ఇండ్ల నాగరాజు, గ్రామపంచాయతీ సెక్రటరీ సెక్రెటరీ నాగరాజు, ఫీల్డ్ అసిస్టెంట్ సుదర్శన్, వార్డ్ మెంబర్లు బోల్లు సైదులు, యువకులు, వరికుప్పల వెంకన్న, మహిళలు, గ్రామ పెద్దలు, తదితరులు, పాల్గొన్నారు.

## రైతులు ఎవరు ఆందోళన చెందవద్దు

## చివరి గింజ వరకు ప్రభుత్వం కొంటుంది

## ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్

**దేవరకొండ మే 15 (విజన్ ఆంధ్ర) :**



రైతులు ఎవరు ఆందోళన చెందవద్దని, చివరి గింజ వరకు ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని దేవరకొండ శాసనసభ్యులు నేనావత్ బాలు నాయక్ అన్నారు. శుక్రవారం దేవరకొండ పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ యార్డు లో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ధాన్యం కొనుగోలు సేకరణపై అధికారులు, రైస్ మిల్లర్లు, ట్రాన్స్ పోర్ట్ ప్రొవైడర్లతో సమీక్షా సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ధాన్యం సేకరణ, మద్దతు ధర, తూకంలో పారదర్శకత, గోనె సంచుల లభ్యత, సేకరించిన ధాన్యం మిల్లులకు తరలింపు అమలుపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కొనుగోలు చేసిన ధాన్యాన్ని తక్షణమే మిల్లులకు తరలించేలా లారీల సంఖ్యను పెంచి, ఎక్కడా సమస్యలు తలెత్తకుండా వెంటనే అధికారులు చర్యలుతీసుకోవాలని ఆదేశించారు. ధాన్యంలో తాలు, చెత్త ఉందని మిల్లర్లు కటింగ్ చేస్తే కఠిన చర్యలు తీసుకుంటాం అని అన్నారు. రైతుల పక్షపాతి ప్రభుత్వం పై ప్రధాన ప్రతిపక్షం విమర్శలు చేయడం సిగ్గుచేటని, గత పాలకుల హయాంలో ఖమ్మంలో రైతుల చేతులకు సంకెళ్లు వేసి నడిరోడ్డు పై నడిపించి జైల్లో పెట్టిన చరిత్ర బిఆర్ఎస్ పార్టీది. గత ప్రభుత్వ వరి వేస్తే ఉరి అంటే, ప్రజా ప్రభుత్వం వరి వేసిన రైతులను ప్రోత్సహిస్తూ మద్దతు ధరతో పాటు సన్నవడ్లకు బోనస్ కూడా ఇస్తుందన్నారు. దేశ చరిత్రలోనే అత్యధిక వరి ధాన్యాన్ని పండించాం అన్నారు. రైతులు ఎవరు ఆందోళన చెందవద్దు, రైతు వ్యతిరేక ప్రతిపక్షం మాటలు నమ్మవద్దు అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృతంలోని ప్రజా ప్రభుత్వం చిత్తశుద్ధితో రూ. 22 వేల కోట్లతో సుమారు 85 లక్షల మెట్రిక్ టన్నుల వరి ధాన్యాన్ని ఈ యాసంగిలో కొనుగోలు చేయబోతుందన్నారు. ఈ సమీక్ష సమావేశం లో ఆర్డీవో రమణా రెడ్డి , డి.ఎస్.పి, తహసీల్దార్లు, పోలీస్ శాఖ అధికారులు, రైస్ మిల్లర్లు, అగ్రికల్చర్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## నీట్ పేపర్ లీక్‌కు వ్యతిరేకంగా యువజన కాంగ్రెస్ ఆగ్రహ జ్వాలలు

**కేతేపల్లి, మే 15 (విజన్ ఆంధ్ర):**



కేతపల్లి మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు మున్నా అశోక్ యాదవ్ ఆధ్వర్యంలో మోడీ దిష్టిబొమ్మ దహనం చేయడం జరిగింది దేశవ్యాప్తంగా లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్తుతో ఆటలాడుతున్న బీజేపీ కేంద్ర ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరిని యువజన కాంగ్రెస్ నాయకులు తీవ్రంగా ఖండించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన యువజన కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు ఏనుగు రఘుమా రెడ్డి మాట్లాడుతూ"గత 10 సంవత్సరాల్లో వరుసగా(89సార్లు )జరుగుతున్న పేపర్ లీక్‌లు కేంద్ర ప్రభుత్వ అసమర్థతకు నిదర్శనమని విద్యార్థుల కష్టం, తల్లిదండ్రుల ఆశలు, యువత భవిష్యత్తును బీజేపీ ప్రభుత్వం నిర్దాక్షిణ్యంగా నాశనం చేస్తోందని దేశంలో చదువుకునే విద్యార్థులకు భద్రత ఇవ్వలేని ప్రభుత్వం అధికారంలో ఉండే అర్హత కోల్పోయిందని" అని తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. ఎన్టీయే నే స్వయంగా పేపర్ లీక్ జరిగినట్లు అంగీకరించి పరీక్షను రద్దు చేయడం దేశ విద్యా వ్యవస్థకు మచ్చ అని అన్నారు. పేపర్ లీక్ మాఫియాకు అండగా నిలుస్తున్న శక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.. విద్యార్థుల భవిష్యత్తును కాపాడే వరకు యువజన కాంగ్రెస్ పోరాటం ఆగదని అని కేంద్ర ప్రభుత్వానికి గట్టి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో. మండల యువజన కాంగ్రెస్ నాయకులు లతో పాటు యువజన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, విద్యార్థులు భారీ సంఖ్యలో పాల్గొని కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.

## పెంచిన పెట్రోల్, డీజిల్ ధరలను వెంటనే తగ్గించాలి

**తుంగతుర్తి, మే 15 (విజన్ ఆంధ్ర):**



కేంద్ర ప్రభుత్వం పెట్రోల్, డీజిల్ ధరలను లీటరుకు మూడు రూపాయలు పెంచడం ప్రజలపై అదనపు భారం మోపే చర్య అని, ఈ పెంపును వెంటనేఉపసంహరించుకోవాలని బీఆర్ఎస్ మండలఅధ్యక్షుడు, మాజీ ఎంపీపీ తాటికొండ సీతయ్యడిమాండ్ చేశారు. శుక్రవారం విడుదలచేసిన ప్రకటనలో ఆయన మాట్లాడుతూ, ఒకవైపు ప్రజలకు పొదుపు చేయాలని సూచిస్తూ, మరోవైపు పెట్రోల్, డీజిల్ ధరలను పెంచడం కేంద్ర ప్రభుత్వ ద్వంద్వ వైఖరికి నిదర్శనమని విమర్శించారు. పెట్రోలియం కంపెనీలు స్వతంత్రంగా ధరలు పెంచాయని చెప్పడం విడ్డూరంగా ఉందని, కేంద్ర ప్రభుత్వ అనుమతి లేకుండా ఇలాంటి నిర్ణయాలు సాధ్యమా అని ప్రశ్నించారు. ఇంధన ధరల పెంపు కారణంగా నిత్యావసర వస్తువుల ధరలు పెరిగి సామాన్య ప్రజలపై తీవ్ర ఆర్థికభారం పడుతుందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. రవాణా ఖర్చులు పెరగడంతో పాటు పెట్రోల్, డీజిల్‌పై ఆధారపడి ఉత్పత్తి అయ్యే అనేక వస్తువుల ధరలు కూడా పెరిగే అవకాశం ఉందన్నారు. ప్రత్యక్షంగా, పరోక్షంగా కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ప్రజల నడ్డి విరిచే విధంగా వ్యవహరిస్తోందని ఆయన విమర్శించారు. ప్రజలపై భారం పడకుండా వెంటనే పెట్రోల్, డీజిల్ ధరలను తగ్గించి, ఆదాయ నష్టాన్ని భర్తీ చేసేందుకుప్రత్యామ్నాయ మార్గాలను అన్వేషించాలనికేంద్ర ప్రభుత్వాన్ని కోరారు.

## ఘనంగా పుట్టినరోజు వేడుకలు

**కేతేపల్లి, మే 15 (విజన్ ఆంధ్ర):**



కేతేపల్లి మండల కేంద్రం లో యూత్ కాంగ్రెస్, ఎన్ఎస్యూఐ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కంపసాటి శ్రీనివాస్ యాదవ్ పుట్టిన రోజు వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో. పెద్ద ఎత్తున యువత పాల్గొనడం జరిగిందియూత్ అధ్యక్షులు మున్నా అశోక్, ఎన్ఎస్యూఐఅధ్యక్షులు అల్లి అంజన్, కాంగ్రెస్ నాయకులు కుంచం రవి,జటంగి ఫణి,మర్రి శ్రీను,మర్రి ప్రతిష్, మర్రి చరణ్, చాలకని నరేష్, వంగూరి శ్యామ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పెట్రోల్,డీజిల్ ధరల పెంపుతో ప్రజలపై తీవ్ర భారం

**దామరచర్ల, మే 15 ( విజన్ ఆంధ్ర ):**



పెట్రోల్ , డీజిల్ ధరల పెంపు వలన ప్రజల పై పెను భారం పడనున్నట్లు బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగం గౌడ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం ఆయన మాట్లాడారు. ఐదు రాష్ట్రాల ఎన్నికలు అయిపోగానే కేంద్ర ప్రభుత్వం పెట్రోల్ ,డీజిల్ పై రూ మూడు పెంచి సామాన్యుడి నడ్డి విరిచిందన్నారు. పెట్రోల్, డీజిల్ ధరల పెరుగుదల వల్ల నిత్యావసర వస్తువుల ధరలు అమాంతం పెరిగి సామాన్యులు, రైతులు, కార్మికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని విమర్శించారు. రవాణా ఛార్జీలు పెరగడంతో అన్ని రంగాలపై ప్రభావం పడుతోందని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం వెంటనే ఎక్సైజ్ సుంకాన్ని తగ్గించి పెట్రోల్, డీజిల్ ధరలను నియంత్రించాలని, ప్రజలపై భారాన్ని తగ్గించే చర్యలు తీసుకోవాలని లింగం గౌడ్ డిమాండ్ చేశారు.

## మైసయ్య కుటుంబానికి బియ్యం పంపిణీ

**పెన్ పహాడ్, మే 15 ( విజన్ ఆంధ్ర):**




మండల పరిధిలోని పొట్లపహాడ్ గ్రామంలో శుక్రవారం నిరుపేద కుటుంబానికి బియ్యం పంపిణీ చేశారు. ఇటీవల మరణించిన కిన్నెర మైసయ్య కుటుంబ సభ్యులను స్థానిక ప్రజాప్రతినిధులు, దాతలు పరామర్శించారు. తీవ్ర శోకంలో ఉన్న ఆ కుటుంబానికి యగ్గడి గురవయ్య కుమార్తె, అల్లుడు కోట లావణ్య - నరేష్ దంపతులు మానవతా దృక్పథంతో 25 కేజీల బియ్యాన్ని అందజేశారు. ఆపద సమయంలో స్పందించి నిరుపేద కుటుంబానికి సహాయం అందించిన దాతలకు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమం లో మేకపోతుల దుర్గ జానయ్య (2వ వార్డు మెంబర్)గోకాని ఇందిరమ్మ మల్లికార్జున్ (9వ వార్డు మెంబర్)పుట్టల శ్రవణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కృషి

### ఐజేయు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చలసాని శ్రీనివాస్ రావు

**చిలుకూరు, మే 15 ( విజన్ ఆంధ్ర):**



జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ ఐజేయు జిల్లా అధ్యక్షులు కోల నాగేశ్వరరావు అన్నారు. శుక్రవారం చిలుకూరు మండల కేంద్రంలోని ప్రెస్ క్లబ్ లో యూనియన్ సభ్యత్వ కార్యక్రమాల ను ప్రారంభించి మాట్లాడారు. సూర్యాపేట జిల్లాలో టి యు డబ్ల్యు జె ఐ జే యు యూనియన్, జాతీయ కార్యవర్గ సభ్యులు కుంజేటి సత్యనారాయణ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చలసాని శ్రీనివాసరావు గారు ఆధ్వర్యంలో అన్ని మండలాలలో యూనియన్ సభ్యత్వ కార్యక్రమాన్ని వేగవంతం చేస్తున్నట్లు తెలిపారు. రెండు రోజుల్లో యూనియన్ సభ్యత్వం నమోదు ప్రక్రియ పూర్తి చేయాలని యూనియన్ ప్రతినిధులను కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం జర్నలిస్టులకు ఇచ్చిన హామీలను అమలు చేసేందుకు ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తున్నట్లు తెలిపారు. జిల్లావ్యాప్తంగా జర్నలిస్టులకు పూర్తిస్థాయిలో అక్రిడేషన్లు ఇవ్వాలని కోరారు. జర్నలిస్టుల సమస్యలపై సీఎం రేవంత్ రెడ్డి చొరవ తీసుకోవాలని కోరారు. జర్నలిస్టులకు యూనియన్ అండగా ఉంటుందన్నారు. కార్యక్రమంలో ఐ జే యు యూనియన్ జిల్లా ప్రతినిధులు మల్లం వెంకటేశ్వర్లు,కొడారు బ్రహ్మం, దొడ్డ శ్రీధర్, ప్రెస్ క్లబ్ సభ్యులు గోవిందా చారి, సిద్దెల శ్రీనివాసు, వీరబాబు,బెల్లం కొండ లక్ష్మణ్,సైదులు, పాల్గొన్నారు.

## కారులో నిద్రపోయిన వ్యక్తి అనుమానాస్పద మృతి

**పెన్ పహాడ్, మే 15 ( విజన్ ఆంధ్ర):**

బంధువుల ఇంటికి పండుగకు వెళ్లిన ఒక వ్యక్తి కారులో నిద్రపోతూ అనుమానాస్పద స్థితిలో ప్రాణాలు కోల్పోయిన ఘటన మండల పరిధిలో స్థానికంగా తీవ్ర కలకలం రేపింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. కుడకుడ గ్రామానికి చెందిన తూర్పాటి లక్ష్మయ్య (40) అనే వ్యక్తి మే 14న పర్వతం లక్ష్మయ్య, చింత అయ్యప్పలతో కలిసి కారులో ' ఎన్. అన్నారం' గ్రామానికి పండుగ వేడుకల కోసం వెళ్లారు. అక్కడ ముగ్గురూ కలిసి మద్యం సేవించారు. మధ్యాహ్నం ప్రాంతంలో తీవ్రంగా నిద్ర వస్తుండటంతో, తూర్పాటి లక్ష్మయ్య తన సొంత బావమరది అయిన పర్వతం లక్ష్మయ్యతో కలిసి అదే కారులో పడుకున్నారు. కొంత సమయం తర్వాత బావమరది పర్వతం లక్ష్మయ్య నిద్ర లేచి కారు బయటకు వెళ్లాడు. ఆ తర్వాత కారులోనే ఉన్న తూర్పాటి లక్ష్మయ్య ఎంతకీ నిద్ర లేవకపోవడంతో అనుమానం వచ్చి పరిశీలించగా, అతను నిద్రలోనే చనిపోయి ఉన్నట్లు గుర్తించారు. మృతుడి హఠాన్మరణంపై భార్య తూర్పాటి శాంతమ్మ పోలీసులకు ఫిర్యాదు చేశారు. తన భర్తకు ఉన్న అనారోగ్యం వల్ల గానీ, లేదా మరేదైనా ఇతర కారణాల వల్ల గానీ మరణించి ఉండవచ్చని ఆమె అనుమానం వ్యక్తం చేస్తూ దరఖాస్తు ఇచ్చారు. బాధితురాలి ఫిర్యాదు మేరకు సబ్-ఇన్స్పెక్టర్ గోపికృష్ణ అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## నీటి సంపులో పడి మహిళ మృతి

**పెన్ పహాడ్, మే 15 ( విజన్ ఆంధ్ర)**

మండల కేంద్రానికి చెందిన పెంతల నాగరాణి (46) అనే మహిళ ప్రమాదవశాత్తు నీటి సంపులో పడి మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. పోలీసుల కథనం ప్రకారం.. నాగరాణి గత ఏడాది కాలంగా అనారోగ్యంతో బాధపడుతూ మందులు వాడుతోంది. శుక్రవారం ఉదయం సమయంలో ఆమె తన ఇంట్లోని నీటి సంపు నుండి నీటిని తోడేందుకు వెళ్లింది. ఈ క్రమంలో ప్రమాదవశాత్తు కాలుజారి సంపులో పడి, నీట మునిగి ఊపి రాడక ప్రాణాలు కోల్పోయింది.ప్రమాదం జరిగిన కొంత సమయం తర్వాత ,అదే ఇంట్లో ఉంటున్న మృతురాలి తండ్రి బొజ్జ కేశవ రెడ్డి, తమ్ముడు సైది రెడ్డిలు వచ్చి చూసేసరికి నాగరాణి సంపులో శవమై కనిపించింది. దీంతో వారు ఒక్కసారిగా దిగ్భ్రాంతికి గురయ్యారు.మృతురాలి కొడుకు పెంతల సందీప్ ఇచ్చిన లిఖితపూర్వక ఫిర్యాదు మేరకు పెన్ పహాడ్ సబ్ ఇన్స్పెక్టర్ కేసు నమోదు చేసుకున్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమి త్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి, దర్యాప్తు జరుపుతున్నట్లు పోలీసులు పేర్కొన్నారు.

## ధాన్యం కొన్న 48 గంటల్లోనే ఖాతాల్లోకి నగదు జమ

**తేమ, తాలు పేరుతో రైతులను ఇబ్బంది పెడితే చర్యలు: ఎమ్మెల్యే వేముల**
**అయిటిపాముల, చిట్యాల, నార్కట్‌పల్లి కేంద్రాల్లో ఆకస్మిక తనిఖీలు**

**చిట్యాల, మే 15(విజన్ ఆంధ్ర):**



రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన ప్రతి గింజనూ కాంగ్రెస్ ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం భరోసా ఇచ్చారు.శుక్రవారం నియోజకవర్గ పరిధిలోని పలు ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు.కట్టంగూర్ మండలం అయిటిపాముల, నార్కట్‌పల్లి పీఏసీఎస్ కేంద్రాలతో పాటు చిట్యాల పట్టణంలోని వరలక్ష్మి మిల్లు వద్ద గల ధాన్యం దిగుమతి కేంద్రాన్ని ఆయన సందర్శించారు.ఈ సందర్భంగా కొనుగోలు ప్రక్రియ,తూకాలు, నిల్వలు, రవాణా సౌకర్యాలను క్షుణ్ణంగా పరిశీలించి,రైతులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ధాన్యం కొనుగోళ్లలో ఎలాంటి ఆలస్యం జరగకుండా అధి కారు లు ప్రత్యేక చర్యలు చేపట్టాలన్నారు.తేమ,తాలు నెపంతో రైతులను ఇబ్బందులకు గురిచేస్తే సహించేది లేదని అధికారులను హెచ్చరించారు. రైతుల శ్రమకు తగిన గౌరవం దక్కేలా,ధాన్యం కొనుగోలు చేసిన 48 గంట ల్లోనే వారి ఖాతాల్లో డబ్బులు జమ అయ్యేలా ప్రభుత్వం చర్యలు తీసుకుం టోందని వెల్లడించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా వ్యవసాయ,పౌరసరఫరాల వంటి అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని ఆదేశించారు.ఈ తనిఖీల్లో సంబంధిత శాఖల అధికారులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో ఎంఆర్ఓ లు విజయ్ కుమార్, వెంకటేశ్వరులు,మున్సిపల్ చైర్మన్ పందిరి గీతా రమేష్,కౌన్సిలర్ ఏర్పుల పరమేష్,ఆర్ ఐ జానీ షరీఫ్,వెలుపల్లి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## సీనియర్ కాంగ్రెస్ నాయకురాలు మృతి

**పెన్ పహాడ్,మే 15 ( విజన్ ఆంధ్ర):**



మండల పరిధిలోని భక్తాలపురం గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకురాలు ఎర్రంశెట్టి కనకమ్మ (90) శుక్రవారం అనారోగ్యంతో మృతి చెందారు. మృతురాలుకు ముగ్గురు కుమారులు మండల కాంగ్రెస్ నాయ కులు ఎర్రం శెట్టి వెంకటేశ్వర్లు. ఎర్రంశెట్టి పిచ్చయ్య. ఎర్రం శెట్టి జితేందర్లు న్నారు. కనకమ్మ మృద్దేహం వద్ద సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ మాజీ చైర్మన్ తూముల భుజంగరావు. మండ ల కాంగ్రెస్ అధ్యక్షుడు తూముల సురేష్ రావు. జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి లు పిన్నాని కోటేశ్వర రావు. బెల్లంకొండ శ్రీరాములు. పిఏ సిఎస్ చైర్మన్. నాతాల జానకిరామ్ రెడ్డి. లు అంత్యక్రియలో పాల్గొని మృతదేహం వద్ద సంతాపం తెలిపారు. కుటుంబ సభ్యులకు సానుభూతి వ్యక్తం చేశారు. ఇంకా సంతాపం తెలిపిన వారిలో వివిధ గ్రామాల సర్పంచ్‌లు జుట్టు కొండ యమున గణేష్. ముత్తి నేని శ్రీనివాస్. వరికళ్ళు పద్మ శ్రీనివాస్. మాజీ జెడ్పీటిసి రామినేని పుష్పా వతి. మాజీ ఎంపిటిసి సభ్యులు చింతం వెంకటేశ్వర్లు. గుర్రం అమృత రెడ్డి.యాట ఉపేందర్. ఉపాధ్యాయుడు చింతం వీరభద్రయ్య. ఉప సర్పంచ్ ఎర్రంశెట్టి సైదులు.తొగురువెంకటేశ్వర్లు. ముత్తినేనిమట్టయ్య పాల్గొన్నారు.

## వైటిపిఎస్ చీఫ్ ఇంజినీర్ కు సన్మానం

**మిర్యాలగూడ, మే 15 ( విజన్ ఆంధ్ర ):**



ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్మాణం చేపట్టిన యాదాద్రి థర్మల్ పవర్ స్టేషన్ (వై టి పి ఎస్ )లో 3వ యూనిట్ సి ఓ డి ని విజయవంతంగా పూర్తి చేసినందుకు గాను శుక్రవారం తెలంగాణ రాష్ట్ర విద్యుత్ ఎస్సీ మరియు ఎస్టీ ఉద్యోగుల సంక్షేమ సంఘం తరపున నాయకులు వై టి పి ఎస్ స్టేజ్ – 2 చీఫ్ ఇంజనీర్ రమేష్ బాబును మర్యాదపూర్వకంగా కలిసి, ఘనంగా సత్కరించారు. 4000 మెగావాట్ల ఉత్పత్తి సామర్థ్యం గల వై టి పి ఎస్ లో 800 మెగావాట్ల ఉత్పత్తి సామర్థ్యం గల ఐదు యూనిట్ లను నిర్మిస్తున్నారు. వీటిలో ఇప్పటికే యూనిట్ 1,2, 4 వ,యూనిట్లు నిర్మాణం పూర్తి చేసుకుని విద్యుత్ ఉత్పత్తి సాధిస్తుండగా, రెండు రోజుల క్రితం మూడవ యూనిట్ సి ఓ డి పూర్తిచేసుకుని ఉత్పత్తి ప్రారంభించింది. ఈ కార్యక్రమాన్ని విజయవంతం కావటానికి ముందుండి నడిపించిన సీఈ రమేష్ బాబు కు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జన్కో వర్కింగ్ ప్రెసిడెంట్ తిప్పారపు రమేష్, స్టేజ్ –2 రీజినల్ ప్రెసిడెంట్ చిలుముల శివ, కార్యదర్శి ధారా ప్రసాద్, సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## విబిజి రాంజీ చట్టం రద్దు చేయాలి

**నడిగూడెం, మే 15 ( విజన్ ఆంధ్ర):**



గ్రామీణ ఉపాధి హామీ కూలీల బకాయి లను వెంటనే విడుదల చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రత్నవరం గ్రామ కమిటీ నాయ కుడు కన్నెబోయిన సైదయ్య డిమాండ్ చేశారుశుక్రవారం మండల పరిధిలోని రత్నవరం గ్రామంలో ఉపాధి హామీ పనులను బంద్ చేసి, పని ప్రదేశంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వ్యవసాయ కార్మిక సంఘాల దీర్ఘకాల పోరాటాలఫలితంగా యూపీఏ ప్రభుత్వం వామపక్షాల మద్దతుతో 2005లో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని అమలు చేసిందన్నారు. 2006 అమలులోకి వచ్చిన ఈ చట్టం ద్వారా కోట్లాది వ్యవ సాయ కార్మికులు, చిన్న మధ్య తరగతి రైతులకు ఉపాధి లభించిందన్నారు. గ్రామీణ ప్రాంతాల నుంచి పట్టణాలకు వలసలు తగ్గడమే కాకుండా, వ్యవసాయ కార్మికులకు కనీస వేతనాలు పెరిగాయని పేర్కొన్నారు.ఆడ, మగ తేడా లేకుండా సమాన వేతనాలు అమలు కావడం ఈ చట్టం ప్రత్యే కత అని తెలిపారు. 2008 లో వచ్చిన ప్రపంచ ఆర్థికమాంద్యం సమయం లో దేశ ఆర్థిక వ్యవస్థ ను నిలబెట్టడంలో ఈ చట్టం కీలక పాత్ర పోషించిం దని గుర్తుచేశారు. పట్టణ పేదలకు కూడా ఉపాధి హామీ పని కల్పించాలని, ప్రస్తుతం ఉన్న 100 రోజుల పనిదినాలను 200 రోజులకు పెంచాలని, రోజుకూలీ రూ. 600 చెల్లించాలని డిమాండ్ చేశారు. అయితే కేంద్రంలోని బీజేపీ ప్రభు త్వం మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని బలహీన పరుస్తూ “విబిజి రాంజీ” విధానాన్ని తీసుకువచ్చిందని ఆరోపిం చారు. గతంలో 90 శాతం నిధులు అందించిన కేంద్ర ప్రభుత్వం ప్రస్తుతం 60 శాతం మాత్రమే ఇస్తూ, మిగతా 40 శాతం రాష్ట్ర ప్రభుత్వాలపై భారం మోపుతోందన్నారు.కనీస వేతనం రూ.178గా నిర్ణయించడం రాజ్యాంగబద్ధ మైన పని హక్కును హరించడమేనన్నారు.ప్రస్తుతం రోజుకూలీ రూ.307 ఇవ్వాల్సిఉండగా రూ.150 కూడా అందడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. గత సంవత్సరం చేసిన పనులకు ఇప్పటికీ అనేక గ్రామాల్లో బకాయిలు చెల్లించలేదని, ప్రస్తుతం చేస్తున్న పనులకు కూడా నాలుగు వారాలుగా వేతనాలు అందల ేదన్నారు. చట్టప్రకారం వారానికోసారి వేతనాలు చెల్లించాల్సి ఉన్నప్పటికీ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేయడం లేదని విమర్శించారు.ఎండలు తీవ్రంగా ఉన్నప్పటికీ పని ప్రదేశాల్లో తాగునీరు, నీడ కోసం టెంట్లు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు, మెడికల్ కిట్లు వంటి కనీస సౌకర్యాలు కల్పించడం లేదని తెలిపారు. నేషనల్ మొబైల్ మానిటరింగ్ సిస్టమ్ పేరుతో ఉదయం, సాయంత్రం ఫోటోలు అప్లోడ్ చేయాలని ప్రభుత్వం తీసుకొచ్చిన విధానం వల్ల కూలీలు ఇబ్బందులు పడుతున్నారని అన్నారుఆధార్, జాబ్ కార్డు, బ్యాంక్ ఖాతాల లింక్ పేరుతో లక్షలాది జాబ్ కార్డులను తొలగించే ప్రయ త్నం జరుగుతోందని ఆరోపించారు.ఆన్లైన్ చెల్లింపుల పేరుతో వేతనాలు పెండింగ్‌లో పెడుతున్నారని, ఈ విధానాలను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు.కూలీల పొట్టకొట్టే విబిజి రాంజీ చట్టాన్ని రద్దు చేసి, పాత మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని పునరుద్ధరిం చాలని కోరారు. అలాగే కాంగ్రెస్ ప్రభుత్వం హామీ ఇచ్చినట్లుగా పనిదినా లను 150 రోజులకు పెంచి, రోజుకూలీ రూ.400 చెల్లించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో పోలంపల్లి రాజు, బత్తుల సత్యనారాయణ, వెలుగూరి పిచ్చమ్మ, సంధ్య, కుక్కడపు సైదమ్మ, మిర్యాల వెంకన్న, వీరలక్ష్మి, కన్నెబోయిన అనసూర్యమ్మ, బండారు పద్మ, కామల్ల లింగయ్య, కాసాని రాజలింగయ్య, ఎరగని వీరబాబు, గాలి రామస్వామి, కూరాకుల సైదులు, ఉపేందర్, వీరయ్య, రాములు, శీను పాల్గొన్నారు.

## పెంచిన పెట్రోల్,డీజిల్ ధరలను వెంటనే ఉపసంహరించుకోవాలి..

**నూతనకల్, మే 15 (విజన్ ఆంధ్ర)**

కేంద్ర ప్రభుత్వం పెంచిన పెట్రోల్, డీజిల్,సిజిఎస్ గ్యాస్ ధరలను వెంటనే ఉపసంహరించుకోవాలని, పేద మధ్యతరగతి ప్రజలపై,రైతాంగం పై భారాలు మోపడం దుర్మార్గమని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి కందాల శంకర్ రెడ్డి అన్నారు.శుక్రవారం మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ డీజిల్, పెట్రోల్ ధరలు పెంచడంతో వ్యవసాయ రంగం దెబ్బతిని పోతుందని అన్నారు.రైతాంగం పై ధరల ప్రభావం తీవ్రంగా ఉంటుందన్నారు.ఇప్పటికే రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర లేక ఇబ్బందులు పడుతుంటే మరోవైపు పెట్రోల్ డీజిల్ ధరల భారం మోపడం సరికాదన్నారు.కార్పొరేట్ శక్తుల ప్రయోజనాల కోసమే మోడీ ప్రభుత్వం ప్రజలపై పెట్రోల్, డీజిల్ భారం మోపిందని విమర్శించారు.గత కొన్ని రోజులుగా పెట్రోల్, డీజిల్ ధరలు పెరుగుతాయని ప్రజలు మొత్తుకుం టుం టేపెంచమని గొప్పలు చెప్పిన కేంద్ర ప్రభుత్వం ఐదు రాష్ట్రాల ఎన్నికల తర్వాత ప్రజలపై బారాలు మోపడంలో అంతర్యం ఏమిటని ప్రశ్నించారు. మోడీ అధికారంలోకి వచ్చిన తర్వాత దేశంలో ఎక్కడైనా ఎన్నికలు జరిగి



ఫలి తాలు వచ్చిన తర్వాత పెట్రోలు డీజిల్ ధరలు పెంచడం ఆనవాయితీగా వస్తుందన్నారు.తక్షణమే కేంద్రప్రభుత్వంపెట్రోల్ డీజిల్ధరలను ఉపసంహ రిం చుకోకుంటే పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు.

## ఆడపడుచు పెళ్లి కానుక 15116/- అందజేత



**చిట్యాల మే 15(విజన్ ఆంధ్ర):** ఎన్నికల హామీ మేరకు చిట్యాల మున్సిపాలిటీ 7వ వార్డు కౌన్సిలర్ దేశపాక లత రాజేష్ తన వార్డుకు చెందిన చింత సువర్ణ – దాసు కుమార్తె వివాహానికి రూ. 15,116/– పెళ్లి కానుకగా అందజేశారు. ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం 7వ వార్డులో ఆడపిల్ల పెళ్లయితే 'ఆడపడుచు పెళ్లి కానుక' ఇస్తానని ప్రకటించిన కౌన్సిలర్,శుక్రవారం కానుక అందించి తన నిబద్ధతను చాటుకున్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి పోకల దేవ దాసు,పోకల ఏసురత్నం,బోడ శ్రీను,పాల శివ, దేశపాక ఇస్తారి,నాగరాజు, కుక్కల వీరేష్,నవీన్,అభిషేక్,వార్డు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## ప్రమాదవశాత్తు బావిలో మునిగి బాలుడు మృతి

**గరిడేపల్లి, మే 15 (విజన్ ఆంధ్ర):**



గరిడేపల్లి మండలంలో విషాద ఘటన చోటుచేసుకుంది. గరిడేపల్లి ఎస్ఐ బి.శ్రీకాంత్ గౌడ్ తెలిపిన వివరాల ప్రకారం మంగాపురం గ్రామానికి చెందిన గుండు అంజయ్య పెద్దకుమారుడు గుండు సాయి (14) నేరేడుచర్ల గురుకుల పాఠశాలలో 7వ తరగతి పూర్తి చేసి వేసవి సెలవుల సందర్భంగా ఇంటి వద్ద ఉన్నాడు. శుక్రవారం ఉదయం స్నేహితులతో కలిసి మంజ కాయలకు వెళ్లిన సాయి, అనంతరం అక్కడే ఉన్న బానోతు రామచంద్ర బావిలో ఈతకు దిగాడు. అయితే ఈత సరిగా రాకపోవడంతో ప్రమాదవ శాత్తు బావిలో మునిగి మృతి చెందినట్లు సమాచారం.మృతుడి తండ్రి గుండు అంజయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. బాలుడి మృతితో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.

## మా పాలనలో అవినీతికి తావు లేదు
## మున్సిపల్ చైర్మన్,వైస్ చైర్మన్ ల వెల్లడి

**మిర్యాలగూడ, మే 15, ( విజన్ ఆంధ్ర ):**



తాము అధికారంలోకి వచ్చి నాలుగు నెలల కాలం మాత్రమేనని గతంలో జరిగిన అవినీతి, అక్రమాలకు మాకు ఎలాంటి సంబంధం లేదని మునిసిపల్ చైర్ పర్సన్ చిలుకూరు సుధా బాలకృష్ణ, వైస్ చైర్ పర్సన్ గుడిపాటి శిరీష నవీన్ లు అన్నారు. శుక్రవారం స్థానిక మునిసిపల్ కార్యాలయం చైర్మన్ ఛాంబర్ లో జరిగిన విలేఖరుల సమావేశంలో వారు మాట్లాడుతూ తమ హయాంలో అవినీతి జరిగితే సహించేది లేదన్నారు.కొద్దిరోజులుగా వెలుగు చుసినవన్నీ గత ప్రభుత్వ కాలంలో, గత మునిసిపల్ పాలక వర్గంలో జరిగిన పనులన్నారు.ఇటీవల జరిగిన ఏసీబీ దాడుల్లో సైతం వెలుగు చూసిన అంశాలన్నీ ఆ కాలానికి సంబంధించినవేనని సుధా,శిరీష లుతెలిపారు. ఇటీవల జరిగిన ఏసీబీ దాడుల వలన ప్రజల్లో అనేక అపోహలు వచ్చాయని, వాటిని పత్రికముఖంగా తొలగించి తమ పాలనా నిబద్ధతను, వాస్తవాలను తెలియజేయడం తమ బాధ్యత అన్నారు. ఇటీవల మున్సిపాలిటీలో అక్రమాలు అవినీతి అంటూ వరుస కథనాలు వస్తున్నాయని వాటితో తమకు ఎలాంటి సంబంధం లేదని తెలిపారు. కొన్ని పనులు నేరుగా పర్యవేక్షిస్తున్నా , ఆ పనుల నిధులన్నీ కేంద్ర ప్రభుత్వానికి సంబంధించిన నిధులని వారు తెలిపారు. తమ పరిధిలో లేని అంశాల పట్ల తాము మాట్లాడలేమన్నారు. ప్రజలు ఎలాంటి అపోహలు నమ్మవద్దని నిజాయితీతో అవినీతికి ఆస్కారమివ్వకుండా మిర్యాలగూడ మున్సిపాలిటీ అభివృద్ధి కోసం పనిచేస్తున్నామని తెలిపారు. డంపింగ్ యార్డు పనులు నేరుగా మునిసిపల్ పరిపాలన శాఖ డైరెక్టర్ యే సీసీ కెమెరాల ద్వారా పర్యవేక్షిస్తున్నారని ఎలాంటి అవకతవకలు జరిగే అవకాశం లేదన్నారు. భవిష్యత్తులో కూడ పట్టణ అభివృద్ధికి అనేక పథకాలు రూపొందించామని వారన్నారు.

## బండి భగీరథపై వెంటనే అరెస్టు చేయాలి
## సీపీయూఎస్ఐ రాష్ట్ర కార్యదర్శి దైద వెంకన్న

**తుంగతుర్తి, మే 15 ( విజన్ ఆంధ్ర ):**




మైనర్ బాలిక ఫిర్యాదు నేపథ్యంలో బండి భగీరథపై వెంటనే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని సీపీయూఎస్ఐ పార్టీ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ దైద వెంకన్న ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.శుక్రవారం తుంగతుర్తి మండలం కొత్తగూడెం గ్రామంలోని కామ్రేడ్ మారోజు వీరన్న స్థూపం వద్ద నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, సాధారణ ప్రజలపై కఠినంగా వ్యవహరించే పోలీసులు రాజకీయ నాయకుల కుటుంబ సభ్యుల విషయంలో ఎందుకు మౌనం పాటిస్తున్నారని ప్రశ్నించారు.కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి, బీజేపీ నాయకుడు బండి సంజయ్ కుమార్ తన కుమారుడి వ్యవహారంపై నైతిక బాధ్యత వహిస్తూ వెంటనే పదవికి రాజీనామాచేయాలని డిమాండ్ చేశారు.మహిళల భద్రతపై పెద్దఎత్తున మాట్లాడే నాయకులుఈ ఘటనపై స్పష్టమైన వైఖరి వెల్లడించాలని కోరారు. మైనర్ బాలిక కుటుంబానికి న్యాయం జరిగే వరకు ప్రజలు, విద్యార్థులు, మహిళా సంఘాలు పోరాటాన్ని కొనసాగించాలని వెంకన్న పిలుపునిచ్చారు.

## విబిజి రాంజీ' బిల్లును రద్దు చేయాలి

**చిట్యాల, మే 15(విజన్ ఆంధ్ర):**



కేంద్ర ప్రభుత్వం తెస్తున్న 'విబిజి రాంజీ' బిల్లును రద్దు చేసి, మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని యధావిధిగా కొనసాగించాలని వ్యకాస రాష్ట్ర కార్యదర్శి నారీ ఐలయ్య డిమాండ్ చేశారు. దేశవ్యాప్త గ్రామీణ సమ్మెలో భాగంగా చిట్యాల మండలంలోని నేరడ, ఉరుమడ్ల, పెద్దకాపర్తి గ్రామాల్లో జరిగిన నిరసనల్లో ఆయన మాట్లాడారు. పేదల పొట్టగొట్టేందుకే కేంద్రం ఈ కొత్త బిల్లును తెస్తోందని, ఇందులో 40 శాతం నిధులు రాష్ట్రాలు భరించాలనే నిబంధన దారుణమని, పూర్తి నిధులు కేంద్రమే ఇవ్వాలని స్పష్టం చేశారు.కూలీలకు ఏడాదికి 200 రోజుల పని కల్పించి, రోజువారీ కూలి 800 ఇవ్వాలని డిమాండ్ చేశారు. పని ప్రదేశాల్లో ఈ-కేవైసీ, రెండు పూటలా ఫొటోలు తీసే విధానాన్ని రద్దు చేయాలని, తాగునీరు,నీడ, పనిముట్లు ఉచితంగా అందించాలన్నారు. ప్రమాదవశాత్తు మరణించిన కూలీల కుటుంబాలకు 20 లక్షల ఎక్స్‌గ్రేషియా, ఉచిత బీమా ఇవ్వాలని,ఉపాధి సిబ్బందిని పర్మినెంట్ చేయాలని కోరారు.దేశంలో 30 కోట్ల మంది ఆధారపడిన ఈ చట్టాన్ని తీసేస్తే మోదీ ప్రభుత్వానికి పతనం తప్పదని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సంఘం మండల అధ్యక్షుడు కల్లూరు కుమారస్వామి,ఫీల్డ్ అసిస్టెంట్లు, గ్రామ కమిటీల నాయకులు, కార్మికులు పాల్గొన్నారు

## ఇద్దయ్య ఆశయాలు సాధిద్దాం..

**గట్టుపల్, మే 15 (విజన్ ఆంధ్ర )**



?ఇద్దయ్య కలలుగన్న సమసమాజ స్థాపన కోసం మనం పని చేసినప్పుడే వారి ఆశయా లను సాధించిన వారు అవుతామని సిపిఐ మండల కార్యదర్శి భీమనపల్లి రమేష్ అన్నారు. శుక్రవారం గట్టుప్పల్ మండల కేంద్రంలో ఇద్దయ్య ప్రధమ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ పేద ప్రజలు అన్నగారిన వర్గాల కోసంఅహర్నిశలు పోరాటం చేసిన ఘనత సిపిఐ పార్టీకే ఉందని గుర్తు చేశారు. ప్రతి కార్యకర్త ఆయన ఆశయ సాధన కోసం పనిచేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రజానాట్యమండలి జిల్లా నాయకులు చలం పాండురంగారావు, కలకొండ సంజీవ, సిపిఐ మండల కార్యవర్గ సభ్యులు టేకుమట్ల లింగస్వామి,రాపోలు సత్తయ్య, అయిత రాజు లక్ష్మయ్య, సీపీఐ టౌన్ సెక్రెటరీ కారింగ్ శ్రీను, టౌన్ అసిస్టెంట్ సెక్రటరీ దుబ్బాక రాములు, సీనియర్ నాయకులు కట్ల చెన్నయ్య , బాలిమ్ లింగయ్య, సుధాకర్ రెడ్డి, కొండపల్లి ముత్యాలు, పార్టీ ప్రజానాట్యమండలి నాయకులు పల్లె గోపాల్ రెడ్డి,పరమేష్, ప్రవీణ్, పాల్గొన్నారు.

## ఎలక్ట్రిక్ షాక్ బాధితుడికి ఎస్‌బీఐ హెల్త్ ఇన్సూరెన్స్‌తో రూ.2.5 లక్షల క్యాష్‌లెస్ చికిత్స

**నడిగూడెం, మే 15 (విజన్ ఆంధ్ర):**



మండల పరిధిలోని కోదుపుంజుల గూడెంకు చెందిన తవనం చంద్రశేఖర్ రెడ్డి విద్యుత్ షాక్‌కు గురై తీవ్రంగా గాయపడిన ఘటన చోటుచేసుకుంది. ప్రమాదం జరిగిన వెంటనే కుటుంబ సభ్యులు ఆయనను హైదరాబాద్‌లోని ఆసుపత్రికి తరలించి అత్యవసర చికిత్స అందించారు. ప్రమాదం అకస్మాత్తుగా జరగడంతో వెంటనే వైద్య సేవలు అవసరమయ్యాయి. అయితే ముందుగానే తీసుకున్న ఎస్‌బీఐ హెల్త్ ఇన్సూరెన్స్ పాలసీ కారణంగా సుమారు రూ. 2.5 లక్షల వరకు క్యాష్‌లెస్ చికిత్స లభించింది.ఇన్సూరెన్స్ సదుపాయం వల్ల కుటుంబానికి భారీ ఆర్థిక భారం తప్పిందని కుటుంబ సభ్యులు తెలిపారు. అనుకోని ప్రమాదాలు, అత్యవసర వైద్య పరిస్థితుల్లో హెల్త్ ఇన్సూరెన్స్ ఎంతగానో ఉపయోగపడు తుందనే విషయాన్ని ఈ ఘటన మరోసారి స్పష్టం చేసిందని స్థానికులు అభిప్రాయపడ్డారు.

## భారత్ గ్యాస్ కొరత

**సంస్థాన్ నారాయణపురం,మే15 విజన్ ఆంధ్ర:**



సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో భారత్ గ్యాస్ కొరత తీవ్ర ఆందోళనకు దారి తీసింది. గ్యాస్ సిలిండర్ల కోసం పెద్ద సంఖ్యలో వినియోగదారులు భారత్ గ్యాస్ కార్యాలయం వద్దకు చేరుకోవడంతో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి.సిలిండర్ల పంపిణీ విషయంలో స్పష్టత లేకపోవడం, సరఫరా ఆలస్యం కావడంతో వినియోగదారులు ఒక్కసారిగా కార్యాలయం వద్ద గుమికూడారు.గ్యాస్ బుక్ చేసుకొని నెలల తరబడి వేచి చూసే పరిస్థితులు ఉన్నాయి. ఈ క్రమంలో శుక్రవారం ఉదయం గ్యాస్ లోడ్ రావడం తో ఒక్కసారి గా వినియోగదారులు కార్యలయం వద్దకు చేరుకొవడంతో,తోపులాట పరిస్థితులు ఏర్పడటంతో స్థానిక పోలీసులు జోక్యం చేసుకుని వినియోగదారులను క్యూ పద్ధతిలో నిలబెట్టి పరిస్థితిని అదుపులోకి తీసుకొచ్చే ప్రయత్నం చేశారు. రాష్టంలో ఎక్కడా లేని విధంగా నారాయణపురంలోనే భారత్ గ్యాస్ కొరత ఎందుకు ఏర్పడింది? అంటూ వినియోగదారులు ప్రశ్నిస్తున్నారు. ఈ సమస్యకు ఏజెన్సీ నిర్లక్ష్యమే కారణమా? లేక రాష్ట్ర, కేంద్ర స్థాయిలో గ్యాస్ సరఫరాలో కొరత ఉందా? అనే అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. అలాగే, వినియోగదారుల కేవైసీ ప్రక్రియ, ఓటీపీ ధృవీకరణలను సకాలంలో పూర్తి చేయకపోవడం వల్లే ఈ పరిస్థితి తలెత్తిందని ప్రజలు ఆరోపిస్తున్నారు. సంబంధిత అధికారులు వెంటనే స్పందించి సమస్యను పరిష్కరించాలని వినియోగదారులు కోరుతున్నారు.

## "విజన్ ఆంధ్ర కథనానికి స్పందన"

**మునగాల, మే15 (విజన్ ఆంధ్ర)**


విద్యుత్ నియంత్రికతో పొంచి ఉన్న ప్రమాదం
మునగాల, మే11 (విజన్ ఆంధ్ర)
విజన్ ఆంధ్ర
12 May 2026 - Page 4

ఈనెల 11వ తేదీన విజన్ ఆంధ్ర దిన పత్రికలో ప్రచురితమైన "విద్యుత్ నియంత్రికతో పొంచి ఉన్న ప్రమాదం" అనే కథనానికి స్పందించిన అధికారులు శుక్రవారం బరాఖత్ గూడెం గ్రామంలోని ఎస్సీ కాలనీలోని ప్రమాదకరంగా ఉన్న ట్రాన్స్ఫార్మర్ ను పైకి ఎత్తుగా ఏర్పాటు చేశారు.. ఈ సందర్భంగా కాలనీవాసులు గ్రామ సర్పంచ్ చల్లా గురువయ్య, "విజన్ ఆంధ్ర" పత్రిక ద్వారా అధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్యను పరిష్కరించినందుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

# విద్యార్థుల అవస్థలు పట్టవా?

## అసంపూర్తి పనులపై మాజీ జెడ్పీటీసీ వెంకటేశం ఆగ్రహం



**గట్టుప్పల్, మే 15: (విజన్ ఆంధ్ర )**
ఆధునిక కాలంలోనూ అక్షర నేర్చుకోవాల్సిన విద్యార్థులు గూడు లేక చెట్ల కింద కాలం వెళ్లదీస్తున్నారు.గట్టుప్పల మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాల దుస్థితిపై మాజీ జెడ్పీటీసీ కర్నాటి వెంకటేశం తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.ప్రభుత్వ పథకాల మార్పులు,అధికారుల నిర్లక్ష్యం వెరసి విద్యార్థుల భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారిందని ఆయన మండిపడ్డారు.ఈ సందర్భంగా కర్నాటి వెంకటేశం మాట్లాడుతూ,గత ప్రభుత్వం 'మన ఊరు – మన బడి' పథకం కింద పాఠశాల భవనానికి నిధులు మంజూరు చేసిందని తెలిపారు. పాత భవనం ప్రమాదకరంగా మారడంతో దాన్ని తొల గించి కొత్త నిర్మాణం చేపట్టారని,అయితే ప్రస్తుతం ప్రభుత్వం మారడంతో పనులు అర్ధాంతరంగా ఆగిపోయాయని ఆయన వివరించారు.భవన నిర్మాణం పూర్తి కాకపోవడంతో విద్యార్థులకు గదులు లేక, అనివార్యంగా చెట్ల కిందనే తరగతులు నిర్వహిస్తుంటే ప్రభుత్వం ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నించారు.పథకాల రద్దు పేరుతో విద్యార్థుల ప్రాథమిక వసతులకు కోత విధించడం ఏ రకమైన న్యాయమని ఆయన నిలదీశారు.వర్షాకాలం సమీపిస్తున్న తరుణంలో విద్యార్థులు పడే ఇబ్బందులను గమనించి,వెంటనే ప్రత్యేక నిధులు మంజూరు చేసి భవనాన్ని పూర్తి చేయాలని డిమాండ్ చేశారు.ప్రభుత్వాలు మారవచ్చు కానీ విద్యార్థులకు అందాల్సిన కనీస సౌకర్యాలు ఆగకూడదు.చెట్ల కింద పిల్లలు పడుతున్న అవస్థలు ప్రభుత్వానికి కనబడటం లేదా? వెంటనే స్పందించకపోతే విద్యార్థుల తల్లిదండ్రులతో కలిసి పెద్ద ఎత్తున ఉద్యమిస్తామన్నారు.భవన నిర్మాణం పూర్తై విద్యార్థులకు సురక్షితమైన గదులు అందుబాటులోకి వచ్చే వరకు తమ పోరాటం ఆపబోమని ఈ సందర్భంగా స్పష్టం చేశారు.

## టెన్త్ టాపర్స్ కి నగదు బహుమతి అందజేత

**దామరచర్ల ,మే 15 (విజన్ ఆంధ్ర )**




పది పరీక్షలలో అత్యుత్తమ ప్రతిభ కనబర్చిన మండలం లోని కల్లేపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులకు రాము నాయక్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం నగదు బహుమతులను అందజేశారు.ప్రథమ ,ద్వితీయ ,తృతీయ స్థాయి లో ప్రతిభ కనబర్చిన విద్యార్థుల కు ఎమ్మెల్సీ శంకర్ నాయక్ చేతుల మీదుగా నగదు ను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ ఛైర్మన్ రాము నాయక్ , బంగారు మైసమ్మ ఆలయ ఛైర్మన్ దస్రు నాయక్ ,మాజీ సర్పంచ్ లు వెంకటేశ్వర్లు నాయక్ ,లింగా నాయక్ ,జనార్ధన్ నాయక్ ,నెహ్రూ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గృహప్రవేశ వేడుక

**బీబీనగర్, మే 15 (విజన్ ఆంధ్ర)**



యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట పట్టణానికి చెందిన సీనియర్ రాజ్ న్యూస్ రిపోర్టర్ గుండ్లపల్లి సత్యం గౌడ్ నూతన గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొని శుభాకాంక్షలు తెలిపిన తెలంగాణ జర్నలిస్ట్ అసోసియేషన్ యాదాద్రి భువనగిరి అధ్యక్షులు మహ్మద్ షానూర్ బాబా.వారి తో పాటు జర్నలిస్టులు శేఖర్, నరేష్,రవి కిరణ్ ఉన్నారు.

# యువకుడి దారుణ హత్య.. గొంతు కోసి హత్య చేసిన దుండగులు

## అదృశ్యమైన మరుసటి రోజే శవమై కనిపించిన హోటల్ మేనేజ్‌మెంట్ విద్యార్థి

**కోదాడ, మే 15 (విజన్ ఆంధ్ర):**



సూర్యాపేట జిల్లా కోదాడ మండలం గణపవరం శివారులో ఓ యువకుడు దారుణ హత్యకు గురైన ఘటన స్థానికంగా తీవ్ర కలకలం రేపింది. బెంగుళూరులో హోటల్ మేనేజ్‌మెంట్ చదువుతున్న బల్గూరి గణేష్ (25) అనే యువకుడిని గుర్తుతెలియని దుండగులు అత్యంత క్రూరంగా హత్య చేసినట్లు పోలీసులు ప్రాథమికంగా భావిస్తున్నారు.స్థానికుల వివరాల ప్రకారం.. గణేష్ గురువారం రాత్రి నుంచి కనిపించకుండా పోయాడు. కుటుంబ సభ్యులు, బంధువులు పలుచోట్ల వెతికినా ఆచూకీ లభించకపోవడంతో శుక్రవారం ఉదయం కోదాడ రూరల్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. అయితే సాయంత్రానికల్లా గణపవరం శివారులోని పొలాల వద్ద యువకుడి మృతదేహం కనిపించడంతో విషాదం నెలకొంది. దుండగులు గణేష్‌ను వివస్త్రుడిని చేసి అనంతరం గొంతు కోసి హత్య చేసినట్లు సమాచారం. హత్య అనంతరం శవాన్ని గ్రామ శివారులో పడేసి వెళ్లినట్లు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. సంఘటన తెలిసిన వెంటనే పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. క్లూస్ టీమ్ ఆధారాలు సేకరిస్తుండగా, మృతదేహాన్నిపోస్టుమార్టం నిమిత్తంఆస్పత్రికి తరలించారు.మృతుడు బల్గూరి గణేష్ బెంగుళూరులో హోటల్ మేనేజ్‌మెంట్ విద్యను అభ్యసిస్తున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. చదువుల కోసం బయట ఉండే గణేష్ ఇటీవలే స్వగ్రామానికి వచ్చినట్లు సమాచారం. ఇంతలోనే ఈ దారుణ ఘటన చోటుచేసుకోవడంతో కుటుంబ సభ్యులుకన్నీరుమున్నీరవుతున్నారు.

## హత్య జరిగిన ఘటనాస్థలాన్ని పరిశీలించిన జిల్లా ఎస్పీ

**కోదాడ, మే 15 (విజన్ ఆంధ్ర):**



కోదాడ రూరల్ పోలీస్ స్టేషన్ పరిధి గణపవరం గ్రామ శివారులో యువకుని మృతదేహం పడి ఉన్నదని సమాచారం కోదాడ రూరల్ పోలీసులు సంఘటనా స్థలాన్ని చేరుకుని పరిశీలించారు. మృతుడు గణపవరం గ్రామానికి చెందిన బల్గూరి గణేష్ గా గుర్తించడం జరిగినది. యువకుని హత్య జరిగిన సంఘటనా స్థలాన్ని జిల్లా ఎస్పి నరసింహ ఐపిఎస్, డిఎస్పీ శ్రీనివాస్ రెడ్డి, మునగాల సిఐ రామకృష్ణా రెడ్డి తో కలిసి పరిశీలించారు. మృతుని యొక్క వివరాలను స్థానికులను, పోలీసు అధికారులను అడిగి తెలుసుకున్నారు. హత్య గల కారణాలను ఛేదించి నేరానికి పాల్పడ్డ వారిని త్వరితగతిన పట్టుకోవాలని స్థానిక పోలీసులను ఆదేశించారు. ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేయడం జరిగిందని ఎస్పి తెలిపినారు. ఘటన స్థలంలో క్లూస్ టీం, ఫింగర్ ప్రింట్ టీం, డాగ్ స్క్వాడ్ టీం సిబ్బంది ఘటనాస్థలంలో ఆధారాలను సేకరించారు. అన్ని కోణాల్లో కేసు దర్యాప్తు చేసి త్వరితగతిన కేసు ఛేదించి నేరస్థులను పట్టుకుంటాం అని ఎస్పి తెలిపినారు. ఎస్పి వెంట కోదాడ డిఎస్పీ శ్రీనివాస్ రెడ్డి, మునగాల సిఐ రామకృష్ణ రెడ్డి, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ రామారావు, క్లూస్ టీమ్ ఇన్స్పెక్టర్ నవీన్, ఎస్ఐ లు నవీన్, పరమేష్, గోపాల్, క్లూస్ టీమ్ సిబ్బంది ఉన్నారు.

## రైతులందరూ భూసార పరీక్షలు చేయించుకోవాలి

**నడిగూడెం, మే 15 ( విజన్ ఆంధ్ర ):**



రైతులందరూ తమ వ్యవసాయ భూముల్లో భూసార పరీక్షలు చేయించుకోవాలని సిరి ఫౌండేషన్ వ్యవస్థాపకులు డాక్టర్ మొలుగూరి గోపయ్య సూచించారు. శుక్రవారం వల్లాపురంలో సిరి ఫౌండేషన్ ఆధ్వర్యం లో నిర్వహించిన మట్టి నమూనా సేకరణ, భూసార పరీక్షలపై అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు.గత 60 ఏళ్లుగా కొనసాగుతున్న రసాయన వ్యవసాయం కారణంగా భూమి సారవంతత గణనీయంగా తగ్గిపోయిందని తెలిపారు. భూసార పరీక్షల ద్వారా నేలలో సేంద్రియ కార్బన్ శాతం ఎంత ఉందో తెలుసుకోవచ్చన్నారు. పరీక్షల ఫలితాల ఆధారంగా భూమిలో సేంద్రియ కార్బన్ పెంపు కోసం చెరువు మట్టి, పశువుల ఎరువు వినియోగించాలని సూచించారు.అలాగే ఆఖరి దమ్ములో ఘన జీవామృతం చల్లుకోవడంతో పాటు పంట దశలో జీవామృతాన్ని వినియోగించాలని రైతులకు సూచించారు. మనతో పాటు భావితరాల ఆరోగ్యం కోసం ప్రతి రైతు కనీసం అర ఎకరంలోనైనా ప్రకృతి వ్యవసాయం చేపట్టాలని కోరారు."నేల ఆరోగ్యమే పంట ఆరోగ్యం..పంట ఆరోగ్యమే మన ఆరోగ్యం" అని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో రైతులు మైనంపాటి వీరారెడ్డి, రణబోతు బ్రహ్మారెడ్డి, భద్రారెడ్డి, జానీబాబు, తవనం లక్ష్మి, మట్టయ్య పాల్గొన్నారు.

## అక్రమ గంజాయిని రవాణా చేస్తున్నఐదుగురు నిందితుల అరెస్ట్

**నిందితుల నుండి 2.2 కేజీల గంజాయి, 2 కత్తులు, 3-సెల్ ఫోన్ లు,1 -బైక్ స్వాధీనం? డి.ఎస్.పి కొలను శివరాంరెడ్డి.**

**ఉమ్మడి నల్గొండ జిల్లా బ్యూరో, మే 15 (విజన్ ఆంధ్ర)**




నల్గొండ జిల్లా కనగల్ మండలం పరిధిలో గంజాయి విక్రయిస్తున్న ఐదుగురు వ్యక్తులను అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్లు నల్గొండ డి.ఎస్.పి కొలను శివరాం రెడ్డి తెలిపారు. డీఎస్పీ కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటుచేసిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గంజాయి విక్రయిస్తున్న నిందితుల నుండి సుమారు లక్ష రూపాయలు విలువగల 2.2 కేజీల గంజాయి, రెండు కత్తులు, మూడు సెల్ ఫోన్లు, ఒక బైకునుస్వాధీనం చేసుకున్నట్లు పేర్కొన్నారు.నిందితుల వివరాలఏ-1: బొడ్డు చందు, ఎ-2: కానుగు సాయిరామ్, ఎ-3: జిల్లా చందు,ఎ -4: చాడ క్రాంతి కుమార్,ఎ-5: బొమ్మరగోని అంజి అలియాస్ నిరంజన్ అని తెలిపారు. నిందితులందరూ కనగల్ మండలానికి చెందిన వారిని వెల్లడించారు. తెలంగాణ ప్రభుత్వం తెలంగాణ లో డ్రగ్స్ నిర్మూలన నిమిత్తం, ప్రత్యేక డ్రైవ్ నిర్వహిస్తు, తెలంగాణ రాష్ట్రాన్ని డ్రగ్స్ రహిత రాష్ట్రంగా మార్చడానికి ప్రత్యేక చర్యలు చేపట్టిందని అందులో భాగంగా నల్లగొండ జిల్లాలో ఎస్పి శరత్ చంద్ర పవార్ నల్లగొండ జిల్లా ను డ్రగ్స్ రహిత జిల్లాగా మార్చడంకొరకు మిషన్ పరివర్తన్ ను తీసుకు రావడం జరిగినదని వివరించారు. ఇందులో భాగంగా చండూర్ సిఐ పర్యవేక్షణ లో 14 న సాయంత్రం జి.ఎల్ గార్డెన్ వెనుక వైపు వేప చెట్టు కింద ఐదుగురు వ్యక్తులు గంజాయిపంచుకుంటునరన్న నమ్మదగినసమాచారం మేరకు, కనగల్ యస్.ఐ కే.రాజీవ్ రెడ్డి , వారి సిబ్బంది తో యుక్తముగా జి.ఎల్ గార్డెన్ దగ్గరలో వేప చెట్టు వద్ద ఐదుగురు వ్యక్తులు ఒక మోటార్ సైకల్ తో వుండి గంజాయి పంపిణీ చేయుచుండగా , యస్. ఐ తన సిబ్బందితో యుక్తంగా పట్టుబడి చేసి, విచారణ చేయగా! వారు తమ పేర్లు 1 బొడ్డు చందు,కానుగు సాయిరామ్, 3 జిల్లా చందు, 4 చాడ క్రాంతికుమార్, 5 బొమ్మరగోని అంజి అలియాస్ నిరంజన్ లు గా గుర్తించినట్లు తెలిపారు. విలేకర్ల సమావేశంలో చండూర్ సి.ఐ.టి.రాము కనగల్ యస్.ఐ., కే.రాజీవ్ రెడ్డి, రమేష్, సురేష్, విజయ శేకర్, రవీందర్ రెడ్డి, వెంకన్న, వీరయ్య, వెంకట్ రెడ్డి, గోపీలు పాల్గొన్నారు.